సంస్కరణల దిశగా ముందడుగు

- నైట్ వాచ్‌మన్ల నియామకం మరూ!
- స్వాగతిస్తున్న మేధావులు


పాశర్లపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల

మామిడికుదురు: ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న విలువైన వస్తువులకు ఇటీవల కాలంలో రక్షణ లేకుండా పోయింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో నన్న భయం ఉపాధ్యాయులను నిత్యం వెన్నాడు తోంది. మరో వైపు మందు బాబులు ప్రభుత్వ పాఠశాలలను తమ అవసరాలకు ఉపయోగించు కుంటున్నారు. స్కూల్ ఆవరణలో మద్యం తాగడం , తాగేసిన గాజు సీసాలను అక్కడే పగలగొట్టి స్కూల్ పరిసరాలను పాడు చేస్తున్నారు. దీంతో పాటు కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యక లాపాలకు స్కూళ్లను తమ అడ్డాగా మార్చేశారు. వీటికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతో విలు వైన కంప్యూటర్లతో పాటు విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి. ఈ పరిణామాలను దృ ష్టిలో ఉంచుకుని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మన్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని మేధావులు స్వాగతిస్తున్నారు. ఈ నిర్ణయం మేరకు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మన్లను నియమించారు.

స్థానికులకే ప్రాధాన్యం

జెడ్పీ హైస్కూళ్ల పరిరక్షణకు నైట్ వాచ్‌మన్‌లను నియమిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడంపై ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. నెలకు రూ.6 వేల గౌరవ వేతనంతో నియ మించే నైట్ వాచ్‌మెన్ పోస్టులకు సంబంధించి అదే స్కూల్‌లో పని చేసే మహిళ భర్తకు ప్రాధాన్యం ఇవ్వాలని, 60 ఏళ్ల లోపు వయసున్న ఎక్స్ సర్వీస్‌మెన్, పేరెంట్స్ కమిటీ ఎంపిక చేసే వ్యక్తిని గాని నియమించాలని ప్రభుత్వం ఆదేశిం చింది. ఈ నిబంధనల మేరకు ఎంఈఓ, హెచ్ఎం లు సమన్వయంతో నమ్మకంగా పనిచేసే వారిని నైట్ వాచ్‌మన్‌గా నియమిస్తున్నారు. పి.గన్నవరం , కొత్తపేట, రాజోలు నియోజకవర్గాల పరిధిలో 114 జెడ్పీ ఉన్నత పాఠశాలల ఉన్నాయి. ఈ స్కూళ్లలో నైట్ వాచ్‌మన్లను నియమిస్తున్నారు.

హైస్కూళ్ల రక్షణకు ఉపయోగం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మన్ లను నియమించాలన్న ప్రభుత్వ నిర్ణయం ఎంతో అభినందనీయం. స్కూళ్లకు రక్షణ లేక ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాచ్‌మన్ల నియా మకంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. స్కూళ్లను అభివృద్ధి చేసే దిశగా తీసుకున్న ఈ నిర్ణ యాన్ని స్వాగతిస్తున్నాం.

– పిల్లి శ్రీనివాస్, పీఎంసీ చైర్మన్, పాశర్లపూడి

శుభ పరిణామం



'నాడు–నేడు' పథకం ద్వారా రూ.కోట్ల వ్యయం తో సీఎం జగన్ ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దారు. కానీ స్కూళ్లకు సరైన రక్షణ లేక ఇటీవల కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని దృ ష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్కూళ్ల రక్షణ కోసం నైట్ వాచ్‌మన్లను నియమించాలని నిర్ణయించిం ది. ఇంది మంచి శుభ పరిణామం.

– నాగాబత్తుల శ్రీకృష్ణ, పీఎంసీ చైర్మన్, ఆదుర్రు

పునర్నియామకం ముదావహం



గతంలో నైట్ వాచ్‌మన్లు స్కూల్ రక్షణను పర్యవేక్షిం చే వారు. గత ప్రభుత్వ హయాంలో ఈ వ్యవస్థను రద్దు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు ఏర్పడ్డాయి. స్కూళ్లకు రక్షణ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. మళ్లీ ఈ వ్యవస్థను పునః ప్రారం భించాలన్న జగన్ సర్కారు నిర్ణయం ముదావహం. ప్రతి ఒక్కరూ ఈ నిర్ణయాన్ని హర్షిస్తున్నారు.

– మట్టా వెంకటేష్, పీఎంసీ చైర్మన్, మామిడికుదురు

పూర్వ విద్యార్థుల సమావేశం


అధ్యాపకుడు మోహనరావు దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మలికిపురం: స్థానిక ఏఎఫ్‌డీటీ ప్రభుత్వం ఎయిడెడ్ జూనియర్ కళాశాల 1999–2001 హెచ్ఈఎస్ గ్రూప్ పూర్వ విద్యార్థుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం పంచుకున్నారు. నాటి అధ్యాపకులు తాడి మోహనరావు దంపతుల పుట్టినరోజును వేదికపై నిర్వహించి కేక్ కట్ చేసి పంచారు. మోహనరావు దం పతులను సన్మానించారు. మోహనరావు మాట్లాడు తూ ఇరవై సంవత్సరాల నాటి విద్యార్థులను ఇలా కలు సుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

వాడీవేడిగా మండల పరిషత్ సమావేశం


మామిడికుదురు మండల పరిషత్ సమావేశంలో ధాన్యం కొనుగోలుపై ప్రజా ప్రతినిధుల మధ్య వాగ్వాదం

మామిడికుదురు: మండల పరిషత్ సర్వసభ్య సమా వేశం ఆద్యంతం వాడీవేడిగా జరిగింది. ధాన్యం కొను గోలు విషయంలో ఏర్పడిన వాగ్వాదంతో ప్రతిపక్ష టీడీపీ, జనసేనకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఎంపీడీఓ కె.వెంకటేశ్వర రావు అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సమావేశం జరిగింది. ధాన్యం కొనుగోలులో అధికా రులు రైతులను ఇబ్బంది పెడుతున్నారంటూ మగట పల్లి పీఏసీఎస్ చైర్మన్ బొలిశెట్టి భగవాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వస్తున్నారన్న సమాచారంతో హడావుడిగా ధాన్యం కొనుగోలు చేశా రంటూ మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడ బాల తాతకాపు మాట్లాడారు. దీనికి జెడ్పీటీసీ కఠిరెడ్డి అంజిబాబు కౌంటర్ ఇచ్చారు. జెడ్పీటీసీ వైఖరిని నిర సిస్తూ ప్రతిపక్షానికి చెందిన ప్రజా ప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయారు. మగటపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల చెరువులు తవ్వుతున్నా వాటిని అదుపు చేయడం లేదంటూ పీఏసీఎస్ చైర్మన్ బొలి శెట్టి భగవాన్ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల తవ్వ కాలను నిలుపుదల చేయని పక్షంలో తీవ్ర పరిణా మాలు ఎదురవుతాయని హెచ్చరించారు. వీటితో పాటు పలు అంశాలు సభలో చర్చకు వచ్చాయి. వైస్ ఎంపీపీ పిల్లి శ్రీలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొ న్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు


రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

ఆత్రేయపురం: ప్రస్తుత రబీ సీజన్లో ఆరుగాలం శ్రమిం చి ధాన్యాన్ని పండించి అకాల వర్షాల బారిన పడి తడి సిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసు కుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. గురువారం ఆయన మండలంలోని మెర్లపాలెంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, ధాన్యం పండించిన రైతుల స్థితిగతులను, రైతుల నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీ లించారు. అలాగే మినీ రైస్ మిల్లులో ధాన్యాన్ని ఆడిం చి నూక శాతాన్ని, రైతు భరోసా కేంద్రంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు సకాలంలో ధాన్యం పట్టుబ డికి గోనె సంచులు సరఫరా కావడం లేదని, అదే విధంగా మిల్లర్లు నూక శాతం ఎక్కువగా ఉందని 100 కేజీలకు 5 కేజీలు తగ్గిస్తున్నారని, ప్రభుత్వ నిబంధ నలు ప్రకారం కొనుగోలు చేయాలని ప్రభుత్వ నిబంధ నలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించి మిల్లర్లు ధరను తగ్గిస్తున్నారన్నారు. ఒక రైతు రూ.23 వేల నగదు చెల్లించామని పలువురు రైతులు ధాన్యం కొనుగో లులో సమస్యల గురించి ఆయనకు వివరించారు. దీనిపై ఆయన స్పందించి జిల్లాలో రైస్ మిల్లర్లతో రైతు లకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని సకాలంలో గోనె సంచులు సరఫరా చేయాలని జిల్లా జేసీకి సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా జేసీ ధ్యానచంద్ర, తహసీ ల్దార్ డీవీఎస్ అనిల్‌కుమార్, కాకినాడ జిల్లా వ్యవ సాయ అధికారి నాగేశ్వరరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎస్.సుధాసాగర్, ఆర్డీఓ ఎం.ముక్కంటి, డీఎస్ఓ పాపారావు, ఏడీఏ ఎం.వెంకట రామారావు, ఏవో పట్టాభిరామారావు, ఆర్ఐ భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఎండు గడ్డికి పెరిగిన డిమాండ్


ముక్కామలలో యంత్రాలతో కోసిన వరి చేను

అంబాజీపేట: వరి కోత యంత్రాల ద్వారా పంటను నూర్పిడి చేయడంతో ఎండుగడ్డికి కొరత ఏర్పడింది. గతంలో రబీ పంటను కూలీలతో కోత కోసి ట్రాక్టర్‌తో నూర్పిడి చేయడంతో ఎండుగడ్డి లభించేది. అయితే ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అలవాటు పడిన రైతులు పంటను నూర్పిడి చేయడానికి వరి కోత యం త్రాలను వినియోగించడంతో ఎండుగడ్డిని ఒబ్బిడి చేయడానికి రైతులు పెద్ద ఆసక్తి చూపించేవారు కాదు. ఇటీవల కాలంలో పశువులకు ప్రధాన ఆహారమైన ఎం డుగడ్డికి డిమాండ్ పెరిగింది. దీంతో చేలల్లో పడి ఉన్న ఎండుగడ్డిని ఒబ్బిడి చేయడానికి రైతులు యం త్రాలను, కూలీలను ఉపయోగిస్తున్నారు. కొంత మం ది రైతులు చేలల్లోని గడ్డిని కూలీలతో ఒబ్బిడి చేస్తుం డగా, మరికొంత మంది గడ్డిని కట్టలు కట్టే యంత్రం తో ఎండుగడ్డిని కట్టల కట్టించి, గడ్డివాములు వేసు కుంటున్నారు. ఇటీవల కాలంలో పశుపోషణపై రైతులు ఆసక్తి కనబర్చడంతో గతంలో కంటే ఈ సారి చేలల్లో ఉన్న ఎండుగడ్డిని ఎక్కువగా సేకరిస్తున్నారు. ఎకరా ఎండు గడ్డి ప్రస్తుతం రూ.4000 వరకు పలుకు తుందన్నారు. వీటితో టాక్టర్ కిరాయి, కూలీల ఖర్చు కలిపి మరో రూ.రెండు వేలు అదనంగా అవుతుందని రైతులు చెబుతున్నారు.

సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం


మంత్రి విశ్వరూప్‌కు వినతిపత్రం అందిస్తున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ ఉపాధ్యాయ నేతలు

అమలాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని డీఎస్సీ–1998 ఉపాధ్యాయులు తెలిపారు. రెండు న్నర దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న తమకు ఉపాధ్యాయ ఉద్యోగాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించారని పేర్కొన్నారు. అలాగే, తమ సర్వీసును 62 ఏళ్లకు పెంచాలని, ఒక్క రోజు నిలు పుదలతో 12 నెలల జీతం ఇవ్వాలని సీఎం జగ న్‌ను కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌కు గురువారం వినతిపత్రం అంద జేశారు. భట్నవెల్లిలోని నివాసంలో మంత్రిని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు చొల్లంగి కేశవకుమార్, నాయకులు ఎం.సాయిబాబు, ఎస్.కాశీ విశ్వేశ్వరరావు, ఎం .నాగరాజు గురువారం కలిశారు. తమ సమస్యలను వివరించారు. 25 ఏళ్ల తరువాత తమకు ఉద్యోగాలు వచ్చాయని, ఈ జాప్యం వల్ల చాలా నష్టపోయామని తెలిపారు.

కోదండ రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన


ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్

ఐ.పోలవరం: శెట్టిబలిజపాలెంలో కొత్తగా నిర్మించ నున్న కోదండ రామాలయ నిర్మాణానికి గురు వారం శంకుస్థాపన జరిగింది. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహిం చి, కొబ్బరి కాయ కొట్టారు. కార్యక్రమంలో వైఎ స్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకట పతిరాజు, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్య క్షుడు ఢిల్లీ నారాయణ, సర్పంచ్ దంతులూరి రాఘ వరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యారీబ్యాగ్‌లు నిషేధించరూ..!

యథేచ్ఛగా వినియోగం

అంబాజీపేట: ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధం అమలుకు నోచుకోవడం లేదు. పర్యావరణ కాలుష్యం తగ్గాలంటే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన పరిస్థితి ఉంది. కొత్తపేట డివిజన్ పరి ధిలోని పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట నియోజకవ ర్గాల్లోని ఆయా మండలాల్లో అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నిషేధిస్తూ నిషేధాజ్ఞలు గత ఏడాది డిసెంబర్ నెలలో జారీ చేశాయి. కానీ అమలు మాత్రం లోప భూయిష్టం గా ఉంది. ఏళ్ల క్రితమే ప్లాస్టిక్ నిషేధిస్తూ పంచాయతీ పాలకవర్గాలు తీర్మానం చేసినప్పటికీ అధికారుల్లో చిత్త శుద్ధి లోపించడంతో ఆశయం అబాసుపాలవుతోంది. ఒక్కొక్క నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలా ల్లోను రోజుకు ఒక అర టన్ను క్యారీ బ్యాగులు విని యోగిస్తున్నారని అంచనా వేసినట్లు వ్యాపారులు చెబు తున్నారు. భూమి, నీరు, వాయువులు కలుషితమవు తాయి. భూగర్భజలాలు దెబ్బతిని, సారవంతమైన పంట భూములు నిస్సారమవుతాయి. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రమాదకర క్యాన్సర్ వ్యాపిస్తుంది. నాడీ వ్యవ స్థతో పాటు ఎర్ర రక్తకణాలు, కాలేయం, మూత్ర పిం డాలపై ప్రభావం చూపుతుంది. ప్లాస్టిక్ కాల్చితే వచ్చే లిక్విడ్ హైడ్రో కార్బన్ వాయువు వలన గాలి కలుషిత మవుతుంది. పిల్లలు పలు రకాల లోపాలతో పుడ తారు. క్యారీ బ్యాగుల్లో పిగ్‌మెంట్లు, ప్లాస్టిసైజర్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటీవల మాచవరం పంచాయతీ పరి ధిలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని ర్యాలీ నిర్వహిం చారు.

ముందస్తు జాగ్రత్తలు మేలు

నిత్యావసరాలకు జూట్, పేపరు, కాటన్ బ్యాగు లను మాత్రమే ఉపయోగించాలి, ప్లాస్టిక్ అన ర్థాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. పం చాయతీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ అపరాధ రుసుము విధించాలి. స్వచ్ఛం ద సేవా సంస్థలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. దుకా ణదారుల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ముఖ్యం గా క్యారీ బ్యాగుల నిషేధంలో ప్రజలను భాగ స్వాములు చేయాలి.


నిషేధిత క్యారీ బ్యాగులు

చర్యలు తీసుకుంటాం



ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడ రాదంటూ గతంలో గ్రామం లో మైక్ ప్రచారం చేయించాం . అన్ని సచివాలయాలకు ఆదే శాలు జారీ చేశాం. వ్యాపా రులకు అవగాహన కల్పించాం . ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం వల్ల వచ్చే అనర్థాలను వివరించాం. త్వరలో ప్లాస్టిక్ వాడకా లను తగ్గించకుంటే చర్యలు తీసుకుంటాం.

– బి.మమత, ఈఓపీఆర్డీ, అంబాజీపేట

ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం



ప్లాస్టిక్ వినియోగం మానవాళి తో పాటు జీవాలకూ ప్రమాదక రమే. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవ ర్లకు ప్రత్యామ్నాయ మార్గాల ను అన్వేషించాలి. జూట్, జనప నారతో సమస్యలు రావని గమనించాలి. క్యారీ బ్యాగ్ వినియోగించడం వల్ల తరచూ రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి.

– వి.గౌతమి, పీహెచ్‌సీ వైద్యాధికారి, అంబాజీపేట

క్లుప్తంగా

ర్యాలి ఆలయ అభివృద్ధికి విరాళం


దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ కృష్ణచైతన్య

ఆత్రేయపురం: పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయ అభివృద్ధికి విజయవాడకు చెందిన గుణకరరావు–ఆ శాజ్యోతి దంపతులు రూ.10,116 విరాళం అం దించినట్లు ఆలయ ఈఓ బి.కృష్ణ చైతన్య తెలిపారు. దాతకు ఆయన చేతుల మీదుగా స్వామి చిత్రపటం అందజేశారు.

అనారోగ్య బాధితురాలికి చేయూత


బాధితురాలికి సాయం అందజేస్తున్న కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు

రావులపాలెం: అనారోగ్యంతో ఇంటి వద్దే ఉం డి చికిత్స పొందుతున్న బాధితురాలికి కుటుం బ పోషణ నిమిత్తం ఆర్థికసాయం అందించి నట్టు స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు గురువారం తెలిపారు. ఆలమూరు మండలం ఆలమూరు గ్రామానికి చెందిన గం డేటి దుర్గ అంగవైకల్యంతో బాధపడుతూ ఇళ్ల వద్ద పనులు చేసుకొంటూ వృద్ధురాలైన ఆమె తల్లిని పోషించుకుంటుంది. తండ్రి లేకపోవ డంతో కుటుంబానికి ఆమె జీవనాధారం అయింది. కొన్ని రోజుల క్రితం టైఫాయిడ్ జ్వ రంతో ప్లేట్‌లెట్స్ పడిపోయి రక్తహీనతకు గురి కావడంతో ఆమెకు కుటుంబ పోషణ చాలా కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు రూ.12 వేలు సాయంగా అందజేశారు.

తెల్లదోమ నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానాధికారి అనూష

రావులపాలెం: కొబ్బరి రైతులు రూగోస్ వల యాకార తెల్ల దోమ నివారణ చర్యలపై అవ గాహన పెంపొందించుకోవడం ద్వారా తెగుళ్లను అరికట్టవచ్చని ఉద్యాన శాఖ అధికారి అనూష అన్నారు. గురువారం మండలంలోని ఊబలంకలో కొబ్బరి తోటలకు వ్యాపించే రూగోస్ వలయాకార తెల్ల దోమ నివారణ చర్యల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో రైతులు తీసుకోవాల్సిన చర్య లను వివరించారు. పసుపు రంగు జిగురు అట్టలను అంటించడం, బంధకాలను క్లిప్పింగ్ చేయడం, వేప నూనె ఇసారియా శిలీంధ్ర పిచికారి చేయడం వంటి పలు రకాల నివారణ చర్యలపై రైతులను చైతన్యపరిచారు. ఈ చర్యలు పాటించడంతో తెల్లదోమ ఉధృతిని తగ్గించవచ్చన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


విద్యార్థులను సత్కరిస్తున్న ప్రసన్నకుమార్

పి.గన్నవరం: విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఎ స్ఎంఎస్ చైర్‌పర్సన్ సాకా మణికుమారి అన్నారు. నరేంద్రపురంలోని డాక్టర్ బీఆర్ అం బేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీ క్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రావులపాలే నికి చెందిన సాకా చిన్నిబాబు మెమోరియల్ ట్రస్టు చైర్మన్ సాకా ప్రసన్నకుమార్ గురువారం నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ప్రిన్సిపాల్ నక్కా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రతిభ కనబ రచిన విద్యార్థులు గిద్ది చందు, కుసుమ లోకేి, జల్లి దినేష్, తరిట్ల ప్రదీప్‌లతో పాటు, తల్లులను ప్రసన్నకుమార్ దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ జల్లి శ్రీను, సొసైటీ కమిటీ చైర్మన్ మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, పోతుల మనోజ్, నక్కా వెంకటరమణ, గాడి కృష్ణఫర్, కోనాల రాజు, సాకా రవి పాల్గొన్నారు.

14 నుంచి వేసవి క్రికెట్ శిక్షణ

యానాం: ఈ నెల 14 నుంచి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (వైడీసీఏ) అధ్యక్షుడు పంతగడ సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరి గుర్తింపు పొందిన తమ సంఘం ఆధ్వర్యాన 8 నుంచి 16 సంవత్సరాల బాల బాలికలకు ఈ శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.

జగన్ పాలనలో అన్ని విధాలా అభివృద్ధి


నరేంద్రపురంలో నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి

పి.గన్నవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. నరేంద్రపు రంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును గురువారం ఆయన పరిశీలించారు. జిల్లాలో గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని వేణుగోపాలరావు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, జల్లి పండు, మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, కొంబత్తుల శేఖర్, గుత్తుల సత్యనారాయణ, బొక్కా రాజేంద్రప్రసాద్, గుత్తుల త్రిమూర్తులు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ఆలమూరు: మండలంలోని పెదపళ్లకు చెందిన కాళ్లకూరి భీమశంకర్ (44) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన భీమ శంకర్ మృతి చెందడంపై ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న సహచర 1994–95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు చలించిపోయారు. కుటుంబ సభ్యులను పరా మర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికప్పుడు రూ.60 వేల విరాళాలు సేకరించి మృతుడు భీమశంకర్ కుటుంబానికి అందజేశారు. అనంతరం అతడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్వ విద్యార్థుల సేవానిర తిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

విద్యార్థులకు ఐరన్ సిరప్ అందజేత

ఆలమూరు: మండలంలోని 39 ఎంపీపీ పాఠశా లల్లో, 76 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యార్థులకు గురువారం వీక్లీ ఐరన్ పోలిక్ సప్లిమెం టరీ (డబ్ల్యూఐఎఫ్ఎస్) సిరప్ డ్రాప్స్, మాత్రల పం పిణీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎనీ మియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట డివిజన్ ఎడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సు మలత ఆదేశాల మేరకు పెదపళ్ల, చొప్పెల్ల వైద్యా ధికారుల ఆధ్వర్యంలో వైద్యారోగ్య సిబ్బంది పాఠశాలలకు వెళ్లి ఆరు నెలల నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు ఈ డ్రాప్స్ వేశారు. ఎనీమియా నివార ణకు ప్రతి గురువారం ఈ డ్రాప్స్ అందిచనున్నట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. సూపర్‌వైజర్లు పీవీ రమణారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.ఉమ, సీహెచ్ బేబి పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు వేగవంతం చేయాలి

ఆత్రేయపురం: మండలంలోని రెండో దశ మనబడి నాడు–నేడు పాఠశాల అభివృద్ధి పనులను వేగవం తం చేయాలని ఎంపీడీఓ నాతిబుజ్జి అన్నారు. గురు వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలలకు మంజూరైన మేజర్, మైనర్ మరమ్మ తులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం ఈవో వరప్రసాద్, ఏఈ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో అభియోగపత్రం నమోదు

మామిడికుదురు: ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన నెరవేరని హామీలపై అభియోగపత్రం నమోదు చేస్తామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా పేర్కొ న్నారు. మామిడికుదురులో గురువారం జరిగిన పార్టీ సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు మెం డా ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅ తిథిగా పాల్గొన్న వేమా మాట్లాడుతూ ఈ అభియో గపత్రాన్ని నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశం లో పార్టీ నేతలు పాల్గొన్నారు.